ఓం

పతివ్రతా విజ్ఞానోదయ మార్గభోధ.

ఇది

బళ్ళారి కాపురస్థుఁడగు

హనుమంచిపల్లి చిన్నయ్య ఆచారిగారి

కుమారుండగు

శరభలింగం ఆచారిచే

రచింపఁబడి

వేలూరు

మంజువాణీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడెను.

1909

వెల 1 అణా.

ఓం.

విజ్ఞాపనం.

పతివ్రతా విజ్ఞానోదయ మార్గభోధ.



శ్లో॥ ఓంకారసంధ్యావనమస్తుదేవ। పురాణపుణ్యాగమపూజితాయ।
ఓంకారవర్ణత్రయదర్శితాయ। ఓంకారరూపాయనమశ్శివాయ॥



పతివ్రతా స్త్రీలగు మాతృ వర్గంబులారా! పుణ్యస్త్రీలగు పతివ్రతల చరితములు త్రిలోకపావనములు. పతివ్రతలకు మించినది యొకటియును లేదు. మోక్షము వారియరచేతిలో నున్నది. శరీరసుఖమందును ఆసక్తినిం బొందక శ్రీమన్నారయణుండైన పరాత్పరుని యందు ధ్యానంబుతో తమభర్తయే సద్గురుస్వాములవారిగా భావించుకొని వారి పాదారవిందంబులకు సదాపూజచేయుచు వారి ఆజ్ఞప్రకారంబుగా సంచరించి వారివలన ఆత్మోపదేశంబుంబొంది తమభర్తను తమపాలిటిదేవునిగా నెంచుకొని వివిధపరిచర్యలు జేయుచు భర్తమాటలకుమీరి బదులుమాటచెప్పక త్రికరణశుద్ధిగా సర్వకాల సర్వ అవస్థలయందును భర్తయే ఆత్మ

స్వరూపుండని భావించుచు జ్ఞానులయెడ గురుభావంబు
ను సమస్త స్త్రీ పురుష బాల్య వృద్ధాదులతో సాత్వి
కఐకమత్య మృదువాక్యంబుల సంభాషించి సహోద
రీ సహోదర్ల న్యాయంబుగా భావించుకొని విధేయత
తో మన్ననగా సంచరించుటయును సత్యవిశ్వాస పరో
పకారసర్వజీవదయాపరులను స్త్రీపురుష బంధుమిత్ర
దాయాదివర్గంబులలో సత్యవంతులైన మహాపతివ్ర
తలై మెలగి పుట్టింటికిని అత్తవారింటికిని మర్యాదగా
కీర్తిప్రతిష్ఠలు గలుగజేసికొని లోకపూజ్యతయై న్యా
యవిధేయతగ ప్రియవచనంబులతో మన్ననగా బంధు
సంరక్షణాది ధర్మగుణంబుగలవారలై ఖ్యాతిజెందుచు
ఇహమున మెలగి పరమపదమార్గములను దెలిసికొను
చు మూడులోకములయందు స్వర్గ అర్హులై పూజ్య
తపొందియున్న శ్రీభక్తవిజయము, అను వేదాంతగ్రం
థంబులో వివరింపబడియున్న, పుణ్యస్త్రీలగు, మహా
పతివ్రతల, చరిత్రమాహాత్మ్యవిలాసంబు, శ్రీమద్వేదాం
తసారుండును సచ్చిదానందరహితుండును ప్రకృతిద్వ
యదోష రహితుండును అచలపరిపూర్ణుండును అగు
మహాయోగ పురుషుండు భక్తివైరాగ్యయోగజానంబు
లతోవివరించిన మహాపతివ్రతలగు, అనసూయాదేవి,
అత్రిమహర్షిని పరిణయంబై యామహాత్ముని మాటల

కు బదులుమాటచెప్పక సర్వశరీరములకు, నాథుండు ను భర్తయును పతియును ఆత్మారాముడు అతడే పర మహంసుడని, సర్వకాల సర్వ అవస్థలయందును బ్రహ్మచర్య వానప్రస్థాశ్రమములకంటె గృహస్థాశ్ర మము మిగులవిశేషంబని యోచించి తనభర్తను తనపా లిటిదేవునిగా నెంచుకొని వివిధపరిచర్యలు జేయుచు స త్యవతియై త్రిమూర్తులను బిడ్డలుగాజేసెను. కాన, అ రుంధతీదేవి, నళినిదేవి, లోపాముద్రాదేవి, సావిత్రీదే వి, చంద్రవదనాదేవి, సుమతీదేవి, సురబీదేవి, ప్రభా వతీదేవి, సుముఖీదేవి, పుష్పవేణీదేవి, అమృతవల్లీదేవి, సునీతీదేవి, జయప్రదాదేవి, చంద్రమతీదేవి, దమయం తీదేవి, సీతాదేవి, సంధ్యావళీదేవి, చారుమతీదేవి, దే వహూతిదేవి, యీసత్యవతులైన మహాపతివ్రతల చరి త్రములు, అద్భుతానంద, వినోదవిలాసితంబై, పతివ్ర తామహిమ ప్రభావశృంగార మోక్షసాధకంబై, ప్ర కాశించుచున్న పతివ్రతల మాహాత్మ్యముసు ఆనందంబు గా, చిద్విలాసంబుతో మోక్షమార్గంబుంగోరి, కర్ణానం దంబుగా, ఆత్మజ్ఞానంబుగల పుణ్యస్త్రీలవల్లగాని, మ హాయోగి పురుషులవల్లగాని, దెలిసికొని పతివ్రతాధర్మ మార్గప్రవర్తన విలాసములను గ్రహించి ఆత్మానంద మునుంబొంది, సర్వశరీరములకు నాధాభూతుండైన

హంసస్వరూపునకు కులమెక్కడిది, దేవమనుష్యమృగపక్షిక్రిమికీటకాది, సర్వజీవులయందుండి, ఒకరిముఖవిలాసం బొకరికిలేకుండ, ఒకరికంఠధ్వనియొకరికి గలుగకుండ, ఒకరిదేహస్వరూప విలాసప్రవర్తనలను ఒకరికిలేకుండ, ఒకరిఅంతఃకరణస్వాభావికసంభాషణలు ఒకరికిలేక యీబ్రహ్మాండంబులో నెంతదూరము వెతికిచూచినను, పుట్టిన ముఖారవింద స్వరూపములు పుట్టకుండ, ఆముఖారవిందములోనే, సమస్తజీవరాసులకును నీప్రకారమే భేదపరచి, ఆపరాత్పరుండైన, విరాట్టుస్వరూపుండొక్కడే కార్యకారణ స్వరూపుండై యున్నాడు. కులభేధ జాతిభేధములు, వృత్తివల్లనే గలుగుచున్నవి, యీభేదమె అహంకారము త్రిలోకములయందును గుణమే ప్రధానము గాని కులముతో పనిలేదు. గాఢాంధకారి యయి యున్న మాయ చీకటిలో మునిగి మమత జెంది యున్న పతివ్రతలయిన స్త్రీలగు తల్లులారా! గౌరవంబుగా ప్రియ వచనంబులచే మృదువుగల మాటలాడుచు స్నాన సంధ్యాది కృత్యంబులచే ఆచారంబులు దెలిసికొని శరీరంబు యావత్తును గప్పికొని శరీరంబును వంచి మెల్లన నడకలతో భర్తభావంబు నెఱింగి శృంగారవినోద ప్రేమావిలాసంబుచే తమప్రాణ వల్లభుని మనోవిలాసంబు నెఱింగి సం

చరించుచు భర్త మనస్సు వ్యాకులంబగు సంభాషణ
చేయుక ధనవస్త్రాభరణములు లేవనియును హీనద
శపొందుచున్నామనియును ఇరుగుపొరుగు వారాదిస్నే
హబంధువులలో లోపమైయున్నా మనియును భర్తత
మయిష్టప్రకారము సంచరించదనియును, తమకురత్న
అలంకార ధనధాన్య అష్ట ఐశ్వర్యంబులచే గలిమియు
న్నదనియును తనునాథుండు ఆగ్రహించు చున్నాడని
యు తెలివిలేక ముఖంబు వ్రేలవేసికొని ఆచారవిధులు
మాని కొప్పు ముడువక నొసట కుంకుమ బొట్టుంచక
స్నానాది కృత్యంబులుమాని, భోజనంబుమాని పిలిచిన
పలుకక గృహకృత్యములగు పనిపాటలు జేయక శయ
నమునుండి లేవక కుటుంబము వారిచే లేవనెత్తించుకొని
బ్రతిమాలించుకొనుచు గృహకృత్య సంభాషణములు
కొలనులవద్దగాని యిరుగు పొరుగు స్త్రీలతోగాని దా
యాదిబంధు వర్గాదివిహితమైయున్న చేడియలతోగా
ని కంఠధ్వనివేగముగా నొయ్యారంబులతో తనునాథుం
డుగృహంబుననుండగా అంగడిలో ప్రసంగములుజేయు
చుతమబిడ్డలను కోపావేశంబున హస్తంబులనుబట్టి ఈ
డ్చుచు, దిబ్బుననెత్తివేయుచు, నాసికసిరంబులు విప్పలిం
చుకొని ముఖంబు క్రోధాకారంబుదాల్చి, అరికాళ్ళనిం
పుగా మోయనియ్యక చెంగుచెంగున దాటుచు, ఇరుగు

పొరుగువారితో స్వల్పపుతగవులాడుచు, ప్రతికార్యం
బులలో మిషలచే వంపులు బెట్టిమూతులు విరుచుచు, ఐక
మత్యభావంబు లేక, తమభర్త నిష్ప్రయోజకుండని భ
క్తిచే గౌరవంబు సేయక, యోగ్యవంతుడని గర్వించి విత్త
వీగక, నిరాకరించుచు సంచరించుచున్న యీదౌర్భాగ్యపు
దురదృష్టపాపప్రవర్తనలను మాని శాశ్వతపదవులంగోరి
పతివ్రతాధర్మవిధులు వహించి, తమకు గలిగియున్నమ
ట్టుకు నైష్ఠికంబుచే పాకంబుజేసి, తమకుటుంబాది బం
ధువర్గంబులకు భక్తివిశ్వాసంబులచే గౌరవంబుగా,
వడ్డనాదిక్రియలు గావించి ఖ్యాతిజెందుచు తమ ప్రాణనా
థుని స్నానాది కృత్యములు జేయించి, మడివస్త్రంబు
లిచ్చి పాదోదకంబు శిరస్సున వహించుకొని, పయ్యెద
చెంగుతో పాదంబులొత్తి, పాదంబులకు నమస్కరిం
చి, తాముపాకంబులు చేయు పదార్థంబులు, భయభ
క్తిచే వడ్డించి, వారిభోజనానంతరంబువరకు నుపవాసం
బుతో భోజనంబులు మాని, భర్తభుక్తశేషంబులో వ
డ్డించుకొని, భర్తను ధ్యానంబుతో నమస్కరించి, ఆ
నందవిలాసంబుతో, మహాప్రసాదంబునగా సేవించుచు
త్రికరణశుద్ధిగా, సర్వకాల సర్వఅవస్థలయందు, సుఖ
దుఃఖంబులు సమానంబులని యోచించుచు, ఆత్మమా
మలయెడ భయభక్తులతో గౌరవంబుగా సేవజేయుచు

వారిఆజ్ఞకు మీరాడక, ఆనందంబు గలుగజేయుచు, బా
వలయెదుట గానబడక కొయ్యలవలెనిలువబడక, గబ
గబమని మాటలాడక, గుబుగుబుమని నడువక పగవా
రియెదుట గూర్చుండక, శరీరంబు విరిచినడువక, వ
స్త్రంబులీవుపై వేలవేయక బహుసాత్వికంబు గలవా
రలై, చిన్నమాటలతో ఒకరికి వినిపించకుండ, నొక
రిపై చాడీలు చెప్పక, అధికసంభాషణలు చేయక, ఒకరి
కలిమికి దుఃఖించక ఆనందించుచు, ఎదుటివారిభావము
లను గ్రహించి, పాపుచింతలుమాని వారిమనస్సుసం
తోషించుమాటలను ఆడుచు, సమస్తమయినవారి కష్ట
సుఖములను సమానంబులని యోచించుచు, భర్త ఆజ్ఞ
కుమారాడక, నిలుచుండుమన్నచోట నిలుచుండుచు,
ఇంటనున్న ధనంబంతయు భర్తులకు ధారబోయుమన్న
క్షణమాత్రంబున ధారబోయుచు, అగ్నిగుండంబులో
బడుమన్న బడుచు, తమమరదులను ప్రీతికరంబుగా భృ
త్యులతో మన్ననగా [illegible] చేయుచు తనకుటుం
బ సముదాయముల వారి మనస్సులను కనిపెట్టి, సంచ
రించి భోజనాది విధుల గావింపుచు బావలు మరదులు
పిల్లలుదాయాదిబంధువులు పిల్లలు ఇరుగు పొరుగు బా
లురు సమస్తమయిన వారలను ముద్దుమాటలచే ఆనం
దింపజేయుచు తమమాటలు అన్యులకు వినిపించకుండ

సౌజన్యతగా సంచరించుచు వేరువజా [illegible] ని గృహ
పరిచారకంబులు జేసికొనుచు [illegible] కుటుంబ
ము వారితో నీసునేయక [illegible] బయు
లు పరుచక భర్తను [illegible] నే [illegible] ణివా
సంబుగా శరీరంబు ముడుకించి [illegible] కొని
మనోవిలాసంబుతో అణకువగా మెలగి [illegible] మును
గడుపుచుండినని [illegible] శాం
తమూర్తులై వినయంబుతో సంచరించుచు, తమపురు
షుని అభిప్రాయములను కనిపెట్టి భయభక్తితో వారి
సేవజేయుచు, భర్తయే భగవత్స్వరూపుండని సదా
ధ్యానంబుజేయు మహాపతివ్రతల ఆత్మస్వరూపములను
ఈవిధేయుడు స్తుతిచే నమస్కరించి, ఓ తల్లులారా!
మీగర్భజనిత పుత్రుండనై మిమ్ముల స్వర్గాదిభోగంబు
లనుజెందు పరమపదమార్గములగు మహాపతివ్రతామా
హాత్మ్యవిలాసంబులను ఆత్మానందంబుగా భగవత్స్వ
రూపులగు ఆత్మజ్ఞానంబుగల మహాపెద్దలు జెప్పియున్న
వేదవాక్యములు పెద్దలవలన దెలిసికొని పరిపూర్ణానం
ద సంతుష్టాంతరంగుండనై ప్రణవపంచాక్షరీ మహా
మంత్రోపదేశంబుచే కారణంబు జెందించియున్న
సద్గురుస్వాములవారి పాదారవిందములకు ఆత్మధ్యా
నంబుగా నమస్కరించుచు, ఈలోకంబున పతివ్ర

తాధర్మమార్గ ప్రవర్తన పరమపద మార్గములను గ్రహింప జాలక పాపులై హీనమై యుందు రని మాటలు యుక్తంబుగా వినయ విధేయుండనై వినయోక్తులచే ప్రేమతో విన్నపము మనవి జేయుచున్న పతివ్రతాధర్మములను ముద్దుమాటలు గాభావించి గురుమూలంబుగా ఆత్మజ్ఞానంబుచే జ్ఞానంబులో నిల్పి మహానందంబుగా దయారసంబుతో స్వాంగంబువిని ఆనందంబుతో ఈ అనిత్యకాయమునునమ్మక తలిదండ్రులను అత్తమామలను తమప్రాణనాధుని ఇహపరములయందు సత్కీర్తి బొందింపజేయు భాగ్యశాలులగు పుణ్యవతులైన తల్లులారా! ఈసంసారమను, మహాసముద్రములో ఈవిశదపరచిన, యావదంశములలో, సారాంశములు దెలిసికొని, పురిడివలెనే యిహమునుమొలగి పరమాత్మస్వరూపంబులో ఐక్యంబయ్యే, మహాపతివ్రతాధర్మములను, పూర్ణఅంతఃకరణ భక్తివిశ్వాస ప్రేమావిలాసంబుతో మిమ్ములవిన్నవించి ప్రార్థనజేయుచున్న పారమార్థిక పతివ్రతాధర్మములు భక్తిశ్రద్ధలతో చదువువారును వినువాడును అనుష్టించిన పుణ్యాత్ములును ధర్మవిధులు దెలిసికొని, ఆత్మజ్ఞానంబుగలవారై సంచరించువారు, సకలకార్యంబులుసిద్ధించి, స్వర్ణమాలికాలంకృతంబులగు వేయిధేనువులను సత్పాత్రంబున దానముచే

సిన ఫలముగలిగి సకలైశ్వర్య భోగంబులతో పుత్రపౌ
త్రాభిసామ్రాజ్య వృద్ధిగలిగి విష్ణుసాయుజ్యంబు జేరి ప
రమబ్రహ్మస్వరూపంబులో ఐక్యంబగుదురు. ఇదిగురు
వాక్యము, ఇదివేదాంతము, యిదిసత్యము, సర్వం, స
కలం, సమస్తం, సతతం, సగుణం, శివార్పితం.

విధేయుడు.

హనుమంచి పేల్లిచిన్నయ్యాచారిగారి
కుమారుండగు యా,శరభలింగంఆచారి.
టెక్కలి, గంజాంజిల్లా.



10110